www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 13 ఆగస్టు 2024

వయనాడ్ బాధితులకు విరాళాల సేకరణ

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

కేరళ వరద బాధితులకు సహాయంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆగిరిపల్లిలో రూ.మూడు వేలు విరాళాలు వసూలు చేసినట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎ.శ్యామలారాణి తెలిపారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కేరళలో కొండ చరియలు విరిగిపడి 400 మందిపైగా ప్రజానీకం చనిపోయారని, కేరళలో తీవ్ర ఆస్తినష్టం, ప్రాణ నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళ ప్రజానీకాన్ని ఆదుకోవడానికి ఐద్వా ఆధ్వర్యంలో ఆగిరిపల్లిలో విరాళాలు సేకరించామని, ఈ మొత్తాన్ని ఐద్వా కమిటీ ద్వారా కేరళ సిఎం రిలీఫ్ ఫండ్‌కు పంపించామని తెలిపారు. విరాళాల సేకరణ కార్యక్రమంలో ఐద్వా నాయకులు ముప్పాళ్ల లక్ష్మి, వై.విజయ, బి.రామకృష్ణ, టి.శ్రీలక్ష్మి, ఇలప్రోలు సునీత పాల్గొన్నారు.

'నామినేటెడ్' నిరీక్షణ..!

పదవులపై నేతల ఆశలు
మార్కెటింగ్, దేవాదాయశాఖ పదవులపైనే కన్ను
రెండు జిల్లాల్లో 19 మార్కెటింగ్, 1700కుపైగా దేవాలయ కమిటీ పదవులు
రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవులకు జిల్లా నుంచి పెద్దఎత్తున దరఖాస్తులు
పదవుల పంపిణీ తర్వాత కూటమిలో విభేదాలు బయటపడే అవకాశం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

నామినేటెడ్ పదవుల కోసం నాయకులు నిరీక్షిస్తున్నారు. ప్రభుత్వం నామినేటెడ్ పదవులకు ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా అంటూ అంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. నామినేటెడ్ పదవుల కోసం నాయకుల నుంచి పెద్దఎత్తున దరఖాస్తులు ఎంఎల్‌ఎలు, ఎంపీల వద్దకు చేరాయి. రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవుల కోసం సైతం ఉమ్మడి జిల్లా నుంచి పెద్దఎత్తున దరఖాస్తులు అధినాయకత్వం వద్దకు చేరినట్లు చెబుతున్నారు. ముఖ్యంగా జిల్లాలో మార్కెటింగ్, దేవాదాయశాఖ పదవులతోపాటు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవులు దక్కించుకునేందుకు నాయకులు పెద్దఎత్తున పావులు కదుపుతున్నారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 19 మార్కెట్ కమిటీలు ఉన్నాయి. వీటిలో ఏలూరులో తొమ్మిది, పశ్చిమగోదావరి జిల్లాలో పది ఉన్నాయి. ఒక్కో కమిటీలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులతోపాటు 12 మంది సభ్యులు ఉంటారు. ఈ పదవుల కోసం పెద్దఎత్తున పోటీ నెలకొన్నట్లు తెలుస్తోంది. ఒక్కో పదవికి పదుల సంఖ్యలో దరఖాస్తులు వచ్చినట్లు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా లెక్కలు చూస్తే 1724 ఆలయాలు ఉన్నాయి. రూ.రెండు లక్షల్లోపు ఆదాయం వచ్చే ఆలయ కమిటీలకు ఐదుగురు సభ్యులతో కమిటీలు, రూ.రెండు నుంచి రూ.25 లక్షల్లోపు ఆదాయం వచ్చే కమిటీలకు ఏడుగురు సభ్యుల కమిటీలు, రూ.25 లక్షలు పైబడి ఆదాయం ఉన్న ఆలయాలకు తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఉంటాయి. ఈ కమిటీల్లో పదవుల కోసం పెద్దఎత్తున నాయకులు పోటీ పడుతున్నారు. తొలుత ఏదో నామినేటెడ్ పదవి పొందితే భవిష్యత్తులో పెద్ద పదవులకు అవకాశం ఉంటుందని అంతా ఆలోచన చేస్తున్నారు. సహకార సంఘాల్లో పదవులపై ఆశలు పెట్టుకున్నప్పటికీ ప్రస్తుతానికి బ్రేక్ పడింది. ప్రభుత్వం సహకార సంఘాలకు ప్రత్యేక అధికారులను నియమించింది. డిసెంబర్ తర్వాత సహకార సంఘాలపై ఒక స్పష్టత వచ్చే అవకాశం లేదు. ఇప్పటికే గ్రామాల్లోని నీటిసంఘాలకు సంబంధించి టిడిపి, జనసేన మధ్య పదవుల పంపకాలు పూర్తయ్యాయి. ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇస్తే మార్కెట్, దేవాదాయ కమిటీల పదవులు కూడా భర్తీ అయ్యే అవకాశం ఉంటుంది. నామినేటెడ్ పదవులకు సంబంధించి కూటమిలోని పార్టీలకు సమప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. దీంతో అత్యధిక పదవులు టిడిపికి దక్కగా తర్వాత స్థానం జనసేనకు దక్కనుంది. గత వైసిపి ప్రభుత్వం ఆత్మకు కేసులు బనాయించిన నాయకులకు నామినేటెడ్ పదవుల్లో తొలి ప్రాధాన్యతివ్వాలని టిడిపి అధినాయకత్వం ఇప్పటికే ఎంఎల్‌ఎలకు సంకేతాలు పంపినట్లు తెలుస్తోంది. పని చేసిన నాయకులకు ఈసారి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని పార్టీలు ఆలోచన చేస్తుండటంతో ఎవరికి పదవులు దక్కుతాయోనని చర్చ నడుస్తోంది. పదవుల పంపకాలపై నియోజకవర్గాల్లో టిడిపి, జనసే, బిజెపి మధ్య కొంత విభేదాలు నెలకొన్నట్లు చెబుతున్నారు. పదవుల భర్తీ తర్వాత కూటమి నేతల నడుమ విభేదాలు బయటపడే అవకాశం ఉందని చర్చ నడుస్తోంది.

రాష్ట్రస్థాయి పదవులపై ఆశలు

రాష్ట్రస్థాయిలో దాదాపు 120 కార్పొరేషన్లు ఉన్నాయి. వీటిలో ఛైర్మన్, డైరెక్టర్ పదవులు ఉన్నాయి. ఈ పదవుల కోసం ఉమ్మడి జిల్లా నుంచి 147 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలో రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవులు ఆరు వరకూ దక్కే అవకాశం ఉందని లెక్కలు వేస్తున్నారు. డైరెక్టర్ పదవులు పెద్దఎత్తున వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల కోసం పెద్దఎత్తున పోటీ ఉన్నట్లు సమాచారం. ఎవరికి పదవులు దక్కుతాయో వేచిచూడాలి.



ఏలూరు అర్బన్ : డిఇఒకు వినతిపత్రం ఇస్తున్న నేతలు

ఉపాధ్యాయుల సర్దుబాటును సవరించాలి

కౌన్సెలింగ్ బహిష్కరణ
ఫ్యాప్టో ఆధ్వర్యాన వినతులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం మండల స్థాయిలో జరగాల్సిన ఉపాధ్యాయుల పని సర్దుబాటు కౌన్సెలింగ్‌ను ఉపాధ్యాయ సంఘాలు బహిష్కరించాయి. ఫ్యాప్టో ముందుగానే విద్యాశాఖాధికారులకు ఉపాధ్యాయుల సర్దుబాటులో సవరించాల్సిన తెలియజేసినప్పటికీ వాటిని సరిచేయకుండా ప్రక్రియ చేపట్టడాన్ని నేతలు ఖండించారు. డిఇఒకు జిల్లా ఫ్యాప్టో తరఫున నోటీసు అందించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ పివిఎన్ఎల్.నారాయణ, నాయకులు రవికుమార్ రుద్రాక్షి, ఎం.ఆదినారాయణ, బి.సాయిరాజు, బి.రామారావు, ముస్తఫాఅలీ, పి.రత్నం పాల్గొన్నారు.

ఉంగుటూరు : ఉపాధ్యాయుల సర్దుబాటు విధానాన్ని నిరసిస్తూ సోమవారం జరిగే కౌన్సెలింగ్‌ని మండలంలో బహిష్కరిస్తున్నామని ఉంగుటూరు మండల ఉపాధ్యాయులు వెల్లడించారు. ఈ మేరకు ఫ్యాప్టో తరపున మండల విద్యాశాఖాధికారిణి రవీంద్రభారతికి మెమోరాండం ఇచ్చారు. యుటిఎఫ్ మండలాధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యు.రాంబాబు, డి.జోగినాయుడు, జిల్లా కార్యదర్శి సిహెచ్.శ్రీధర్, మండల కార్యవర్గ సభ్యులు కె.ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

ముసునూరు : ఫ్యాప్టో మండల నాయకులు ఎంఇఒ బివి.సుబ్బారావు మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో మండల నాయకులు కాసాని గంగేయుడు, జి.వర్ధశేఖర్, ఎం.కాళధర్, కె.బాబూరావు, బి.వెంకటేశ్వరరావు, ఎం.ఫ్రాన్సిస్, ఎ.పుల్లయ్య, బి.బద్దు, అలీ ఖాన్, జి.రాంబాబు, పి.మాణిక్యాలరావు పాల్గొన్నారు.

భీమడోలు : భీమడోలు మండల వనరుల కేంద్రంలో సోమవారం చేపట్టిన ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియను ఉపాధ్యాయ సంఘాలు బహిష్కరించాయి. సంఘ కేంద్ర కార్యాలయ పిలుపుమేరకు బహిష్కరణ కార్యక్రమం చేపట్టినట్లు వివిధ యూనియన్ల నాయకులు తెలిపారు. పని సర్దుబాటు ప్రక్రియ కోసం విధించిన అసంబద్ధ షరతులు ఉపాధ్యాయులకు ఆమోదయోగ్యంగా లేవని వారన్నారు. ప్రక్రియను నిలుపుదల చేయాలని కోరుతూ ఎంఇఒ ఇ.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలు సూచించిన 18 సూచనలను పరిగణనలోకి తీసుకొని సర్దుబాటు ప్రక్రియను కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు.

అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

కలెక్టర్ వెట్రిసెల్వి - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు 182 అర్జీలు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ కెవెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు, ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. కలెక్టర్‌తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి డి.పుష్పమణి, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.ముక్కంటి, కె.భాస్కర్ అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా 182 అర్జీలు మీకోసంలో నమోదయ్యాయి. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని చెప్పారు.

సకాలంలో పరిష్కరించాలి : ఆర్‌డిఒ

నూజివీడు టౌన్ : మీకోసం కార్యక్రమంలో ప్రజలు అందించే అర్జీల్లోని సమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఆర్‌డిఒ భవాని శంకరి అధికారులను ఆదేశించారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో సోమవారం మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ భవానిశంకరి మాట్లాడుతూ ప్రజల అందించే అర్జీలను వెంటనే ఆన్‌లైన్ చేసి ప్రతి సమస్య నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. నూజివీడు రెవెన్యూ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల నుంచి ఎనిమిది అర్జీలు వచ్చాయి.

50 శాతం సబ్సిడీతో రైతులకు టార్పాలిన్లు

ధాన్యం చెక్కుల పంపిణీలో పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్

మాట్లాడుతున్న రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి, సిటీ

రైతులకు 50 శాతం సబ్సిడీతో టార్పాలిన్లు అందిస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే ఉచితంగా చెల్లించే ఆలోచన చేస్తుందన్నారు. గత ప్రభుత్వం రైతులను సంక్షోభంలోకి నెట్టేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సిఆర్ఆర్ కళాశాల ఆడిటోరియంలో రైతులకు ధాన్యం చెక్కుల పంపిణీ ప్రక్రియను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మనోహర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బు చెల్లించలేదన్నారు. ఆ ప్రభుత్వం ఆర్థిక అరాచకాలకు బ్యాంకులు సైతం భయపడిపోయాయన్నారు. బ్యాంకులకు పౌర సరఫరాల సంస్థ చెల్లించాల్సిన బకాయిల్లో రూ.పది వేల కోట్లు 2025 మార్చి 31 నాటికి చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాల్లో సొమ్ము జమ చేస్తామన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో రూ.472 కోట్లు రైతులకు చెల్లింపులు జరిగాయన్నారు. ఇకపై రైతులు మిల్లర్లకు, దళారులకు, వ్యాపారవేత్తలకు భయపడాల్సిన పని లేదని మంత్రి తెలిపారు. ఇకపై రైతులకు అనుకూలమైన, సమీపంలోని మిల్లులకే ధాన్యం చేర్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ గత రబీలో రెండు లక్షలకుపైగా మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 17,496 మంది రైతుల నుండి కొనుగోలు చేశామన్నారు. గతంలో రూ.153 కోట్లు, ఇప్పుడు రూ.47.53 కోట్లు 2,116 మంది రైతుల వ్యక్తిగత ఖాతాలకు ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ ఎమ్‌డి వీరపాండ్యన్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్, ఎంఎల్‌ఎలు కామినేని శ్రీనివాస్, బొలిశెట్టి శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణ (చంటి), సొంగా రోషన్‌కుమార్, చిర్రి బాలరాజు, పత్సమట్ల ధర్మరాజు, జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పౌర సరఫరాల శాఖాధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కళ్లాల్లోనే ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రికి రైతు వినతి

ఏలూరు అర్బన్: రైతుల నుండి ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన విధానాన్ని రూపొందించాలని, కల్లాల్ల నుండే ధాన్యం కొనుగోలు చేయాలని ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. సోమవారం ధాన్యం బకాయి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్‌కు రైతుసంఘం జిల్లా నాయకులు వినతిపత్రం అందజేశారు. ధాన్యం కొనుగోలు సమస్యలను మంత్రికి వివరించారు. పంట పండించడం కంటే అమ్ముకోవడానికి రైతు ఎక్కువ కష్టపడాల్సి వస్తోందని తెలిపారు. సామూహిక కల్లాలు, గ్రామీణ ప్రాంతాల్లో పంట నిల్వ చేసుకునే షెడ్ల నిర్మాణం, టార్పాలిన్లు సబ్సిడీపై అందించాలని కోరారు. పంట సాగు చేస్తున్న కౌలు రైతుల పేర్లతోనే ధాన్యం కొనుగోలుచేయాలని కోరారు. రైతు నుండి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత మిల్లులకు తరలించే బాధ్యత ప్రభుత్వ యంత్రాంగమే తీసుకోవాలన్నారు. ధాన్యం రవాణాకు రైతుల ఎడ్ల బండ్లను అనుమతించాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు

గ్రీవెన్స్‌లో ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామన్న దళారుల మోసపు మాటలు నమ్మి వారికి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని ఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్ చెప్పారు. ఏలూరు నగరంలో జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి పాల్గొని ఫిర్యాదుల స్వీకరించారు. ఈ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుని ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం చేకూర్చాలని, వారి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నుంచి దాదాపు 50 మంది ఫిర్యాదుదారులు తమ తమ సమస్యలను తెలిపారన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులకు ఉచిత భోజన సదుపాయాన్ని సత్యసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కల్పించామని చెప్పారు. సత్యసాయి సేవా ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మోసం చేశారని కొంతమంది ఫిర్యాదు చేశారన్నారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలు సరైన రీతిలో సంపాదిస్తేనే వస్తాయని, అక్రమ మార్గంలో రావని చెప్పారు. ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్‌పి స్వరూపరాణి, ఏలూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు అవసరం

కెవిపిఎస్ తరగతుల ప్రారంభ సభలో
ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు
బిజెపి పాలనలో పెనుప్రమాదంలో రాజ్యాంగం
కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి

ప్రజాశక్తి - భీమవరంటౌన్

కుల నిర్మూలన జరిగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు అన్నారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర శిక్షణా తరగతులు సోమవారం స్థానిక డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవనంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత సంఘ పతాకాన్ని కెవిపిఎస్ నాయకులు, మాజీ ఎంఎల్‌ఎ దిగుపాటి రాజగోపాల్ ఆవిష్కరించారు. రాజ్యంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి గిరిజన సంఘం రాష్ట్ర నేత మంతెన సీతారాం, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, జిల్లా ఉపాధ్యక్షులు బి.బలరాం, మహిళా నాయకులు విజయ, అరుణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతిబాబు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ముఖ్యఅతిథి ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశాభివృద్ధికి ఆటంకంగా మారిన కుల నిర్మూలన జరగాలన్నారు. పాలకులు కులాన్ని ఓటుబ్యాంకుగా మార్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటరానితనం, అణచివేత, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడే సంఘం కెవిపిఎస్ అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే కులవివక్ష రూపాలను బహిరంగపరచి ప్రభుత్వాలను కదిలించిన ఘనత కెవిపిఎస్‌కు ఉందన్నారు. వర్గీకరణ అంశంపై అనుకూల, ప్రతికూల వాదనలు చేసేవారు ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని, చేసుకున్న వారికి ప్రభుత్వమే రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టాన్ని బలహీనపర్చి పూర్తిగా నీరుగార్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ రిజర్వేషన్లను తీసేయాలని బిజెపి చూస్తుందన్నారు. దేశంలో రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలని బిజెపి ప్రయత్నిస్తుందని, దానిని కాపాడుకోవడానికి ఐక్యపోరాటాలకు ప్రజలందరూ ఐక్యంగా పోరాడాలన్నారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.బలరాం మాట్లాడుతూ పుట్టినప్పటి నుంచి వివక్ష ఎదుర్కొనే దళితులు, ఆఖరిలో చనిపోయినప్పుడు కూడా కనీసం పూడ్చడానికి కనీసం భూమి లేక వివక్షను ఎదుర్కోవడం అంటే చాలా బాధాకరమన్నారు. ప్రతి దళిత కుటుంబం అభివృద్ధి చెందాలంటే భూమి కీలకమని, రాష్ట్రంలో పోగు బడి ఉన్న ప్రభుత్వ భూములను దళితులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గాతల జేమ్స్, ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎ.వీరయ్య, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్‌డి.ఆనంద్‌బాబు, రాష్ట్ర సహాయ కార్యదర్శులు బి.రఘురాం, జి.నటరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్, ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

అంబేద్కర్, మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నేతలు

విద్యార్థులు రాజ్యాంగం గురించి తెలుసుకోవాలి

ప్రజాశక్తి - ఏలూరు

నేటి విద్యార్థులు రాజ్యాంగం గురించి తెలుసుకునేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలని పలువురు వక్తలు అన్నారు. ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం, హేలాపురి బాలోత్సవం, భారత బచావో బహుజన్ ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్, ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ ఏలూరు, ఏలూరు స్మార్ట్ సిటీ లయన్స్ క్లబ్, ఇతర సంఘాలు సంయుక్తంగా 78వ స్వాతంత్ర దినోత్సవం, భారత రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వేషధారణ పోటీలు నిర్వహించారు. దీనిలో వంద స్కూల్స్‌కు చెందిన విద్యార్థులు, రాజ్యాంగంపై పరీక్ష, కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు. రాజ్యాంగం గురించి ఇచ్చిన వంద ప్రశ్నల్లో హైస్కూల్ విద్యార్థుల్లో 58 శాతం, కాలేజీ విద్యార్థులు నూరుశాతం మార్కులు సాధించారు. కస్తూర్బా గర్ల్స్ హైస్కూల్‌లో జరిగిన చిత్రలేఖనం పోటీలను ఎంఎస్.కాంతారావు, పి.శ్రీనివాస్ పర్యవేక్షించారు. రాజ్యాంగంపై పరీక్షను ఎస్.కస్తూరిరావు, పి.ఆంజనేయులు, ఎన్.గంగాభవాని, ఎంఎస్ఎన్.లక్ష్మి, పి దుర్గాప్రసాద్ పి.ఉష, విజిఎంవిఆర్.కృష్ణారావు పర్యవేక్షించారు. పేరయ్య కోనేరు రామకోటి సభా ప్రాంగణంలో జరిగిన స్వాతంత్ర సమరయోధుల వేషధారణ పోటీలను రంగవర ప్రసాద్, కె.శ్రావణికుమారి పర్యవేక్షించారు. నృత్య ప్రదర్శనలను అభినయ నృత్యభారతి ప్రధాన కార్యదర్శి డి.హేమసుందర్ పర్యవేక్షించారు. అనంతరం రామకోటి కళావేదికపై జరిగిన సభకు బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు స్వాగతం పలుకగా రిటైర్డ్ తహశీల్దార్ గుబ్బల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. డిఆర్‌డిఎ పీడీ డాక్టర్ ఆర్.విజయరాజు, నెహ్రు యువ కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ డి.కిషోర్, మాజీ ఎంఎల్‌సి రాము సూర్యారావు, నిర్వాహక కమిటీ సభ్యులు గుడిపాటి నరసింహారావు, మేతర అజయ్‌బాబు, పి.ఆంజనేయులు, పెరియార్, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు. రాజ్యాంగ పీఠికను దేవరకొండ వెంకటేశ్వర్లు చదివి ప్రతిజ్ఞ చేయించారు. పీడీ విజయరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజలను ఐక్యంగా ఉంచుతుందన్నారు. విజేతలకు బహుమతులకు, పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు.

మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన అవసరం

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను తెలియజేసి వాటి వినియోగాన్ని అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని కలెక్టర్ వెట్రిసెల్వి జిల్లా అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. ఇటువంటి రుగ్మతలను రూపుమాపేందకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావలపై పాఠశాల, కళాశాలల్లో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి.పుష్పమణి, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.ముక్కంటి, కె.భాస్కర్, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎడి రాకడ మణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి

మా భూమిపై పరిహారం కాజేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి
వంజంవారిగుంపు గిరిజనులు

తహశీల్దార్ కార్యాలయం వద్ద వంజంవారిగుంపు గిరిజనులు

ప్రజాశక్తి - కుక్కునూరు రూరల్

తమ భూములను కౌలుకు తీసుకుని పోలవరం భూ పరిహార సొమ్మును కాజేసిన వ్యక్తిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వంజంవారిగుంపు గ్రామానికి చెందిన గిరిజనులు కోరుతున్నారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద తమ గోడును వెలిబుచ్చారు. 2017లో జరిగిన భూసేకరణలో గిరిజనుల భూములను కౌలుకు తీసుకుని నకిలీ పట్టాలు, రిజిస్ట్రేషన్ల కాగితాలు సృష్టించి ఐతా సురేష్ అనే గిరిజనేతరుడు పరిహారం కాజేశాడని తెల్లం సూరిబాబు, తెల్లం సాయి, తెల్లం విజయలక్ష్మి తెలిపారు. కుక్కునూరు రెవెన్యూ పరిధిలోని వంజంవారిగుంపులో 229 సర్వే నెంబర్‌లో మెచ్చా చినగంగులు పేరు మీద ఉన్న 1.31 ఎకరాలకు రూ.19 లక్షలు, తెల్లం శ్రీరామమూర్తి, గుజ్జయ్య పేర్ల మీద ఉన్న 4.34 ఎకరాలకు రూ.46 లక్షలు కాజేశాడని, 305 సర్వే నెంబర్‌లో రూ.42 లక్షలు అడ్డగోలుగా పొందాడని చెప్పారు. తమకు సాయం చేసిన సురేష్ సోదరుడు ఐతా రాంబాబు మూడు ఎకరాల జామాయిల్ తోటను నరికించి అమ్మేసుకున్నాడని, పైగా గిరిజనులను బెదిరించిన సదరు వ్యక్తిపై మేము ఈ నెల ఐదో తేదీన కలెక్టర్‌కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశామని చెప్పారు. దీంతో సోమవారం తహశీల్దార్ పిలిచి తమ నుంచి స్టేట్ మెంట్ తీసుకుని రెండు రోజుల్లో క్షేత్ర స్థాయి పరిశీలన చేసి సర్వే నిర్వహించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మా భూములపై పరిహారం పొందిన సదరు వ్యక్తి నుంచి తమకు రావాల్సిన పరిహారం సొమ్మును మాకు ఇప్పించి, అతని ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమి పేద గిరిజన ప్రజలకు పంచాలని వంజంవారిగుంపు బాధిత గిరిజనులు కోరుతున్నారు.

14న జాబ్‌మేళా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఈ నెల 14న సర్ సి.ఆర్.రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఇంటర్ అర్హతతో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి కె.చంద్రశేఖర్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివిన విద్యార్థులు ఈ ఉద్యోగాలకు అర్హులు అని పేర్కొన్నారు. ఇప్పటి వరకూ వంద మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా తొలుత క్యాట్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, చివర ఇంగ్లీష్ పర్సెంట్ పరీక్ష నిర్వహిస్తారనీ, ఈ మూడింటిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఒక ఏడాది పాటు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు తమ తల్లి లేదా తండ్రితో హాజరుకావాలని తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారమే భోజనం అందించాలని ఆర్‌డిఒ భవానీశంకరి చెప్పారు. పట్టణంలోని ఎస్‌ఆర్‌ బాలుర హైస్కూలులో ఉన్న బిసి హాస్టల్‌ను ఆర్‌డిఒ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారమే నాణ్యమైన భోజనాన్ని అందించాలని చెప్పారు. విద్యార్థులకు సరైన వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రతి నెలా వైద్య పరీక్షలు చేయించాలని ఆదేశించారు. హాస్టల్‌లో ఉన్న విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. హాస్టల్‌ పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.

పాఠశాలలో వార్షిక తనిఖీలు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మండలంలోని గొల్లపల్లి అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో సోమవారం వార్షిక తనిఖీ నిర్వహించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధికారాణి చెప్పారు. నూజివీడు ఉప విద్యా శాఖాధికారి సేవియా, మండల విద్యాశాఖాధికారి జమలయ్య ఈ తనిఖీలో పాల్గొన్నారు. సబ్జెక్ట్‌ ఉపాధ్యాయులు నివేదిక రూపొందించి పలు సూచనలు చేశారు. వార్షిక తనిఖీ అనంతరం సమీక్ష సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులందరికీ పలు సూచనలు చేశారు. ప్రాజెక్టులను, పుస్తక సమీక్షలను పరిశీలించారు. ఉపాధ్యాయులు నాగేంద్రరావు, సైన్స్‌ ఉపాధ్యాయులు నాగరాజు, ఈశ్వరప్రసాద్‌, సోషల్‌ ఉపాధ్యాయులు అప్పారావు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి - ముసునూరు

పకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన పంటను ఎరువులు అందించి అధిక దిగుబడులు పొందొచ్చని మండల వ్యవసాయాధికారి ఎస్‌.మధుమోహన్‌ చెప్పారు. మండలంలోని చెక్కపల్లి గ్రామంలోని రైతులందరికీ సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి పంటలో అధిక దిగుబడులు పొందాలంటే మేలు రకం విత్తనాలు, పకృతి వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయం, రసాయనిక ఎరువులు వాడకం తగ్గించడం వంటి ఇలా పలు అంశాలను రైతులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అటవీ బంజర భూములకు పట్టాలివ్వాలి

ప్రజాశక్తి - ముసునూరు

అటవీ బంజర భూములకు పట్టాలు వెంటనే ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర నాయకులు చలసాని వెంకట రామారావు డిమాండ్‌ చేశారు. 50 ఏళ్ల నుంచి అటవీ బంజర భూముల్లో సాగులో ఉంటున్న పేద, బలహీన వర్గాలకు పట్టాలు ఇవ్వాలని వేల్పుచర్ల గ్రామంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చలసాని వెంకట రామారావు మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గ పరిధిలో ఉన్న అటవీ బంజర భూమిలో గత 50 ఏళ్లుగా పేదలు సాగులో ఉన్నారన్నారు. వీరికి వెంటనే పట్టాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చాట్ల పుల్లారావు, అబ్బిరి రంగారావు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోండి : సిపిఐ

ప్రజాశక్తి - వేలేరుపాడు రూరల్

వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలను, రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్‌ చేశారు. మద్దిగట్ల గ్రామంలో సోడే సత్తిబాబు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన శాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వరదల వల్ల మండలంలోని వందల కుటుంబాలు తీవ్రంగా నష్టపోయినా ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువులు పూర్తి ఉచితంగా ఇవ్వాలన్నారు. ఇల్లు నష్టపోయిన వారికి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వాసితులకు న్యాయం చేయాలన్నారు. అనంతరం శాఖ కమిటీ, మహిళా సమాఖ్య కమిటీలను 11 మంది సభ్యులతో ఎన్నుకున్నారు. అనంతరం వరదల వలన నష్టపోయిన మద్దిగట్ల గ్రామానికి చెందిన 60 కుటుంబాలకు దుప్పట్లు, దుస్తులు అందించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, కారం దారయ్య, మండల కార్యదర్శి బాడిశ రాము, జిల్లా కౌన్సిల్‌ సభ్యులు పిట్ట ప్రసాద్‌ పాల్గొన్నారు.

మహిళలకు అండగా టిడిపి కూటమి

దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్‌

ప్రజాశక్తి - దెందులూరు

మహిళా సాధికారత కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్‌ అన్నారు. ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్‌ను దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్‌ దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల కష్టాలను, సమస్యలను ఆలకించిన ఎంఎల్‌ఎ చింతమనేని సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

మండవల్లి అభివృద్ధికి సహకరించాలని వినతి

ప్రజాశక్తి - మండవల్లి

మండవల్లి మేజర్‌ పంచాయతీని గ్రేడ్‌ పెంచి అనుభవజ్ఞులైన అధికారుల పర్యవేక్షణలో మండవల్లి అభివృద్ధికి సహకరించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు భాస్కరరావు, అప్పారావు కోరారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్‌ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్‌ కె.గోపాల్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండవల్లి పంచాయతీలో ఖాళీగా ఉన్న జూనియర్‌ అసిస్టెంట్‌ పోస్టును భర్తీ చేసి పంచాయతీని గ్రేడ్‌ వన్‌గా మార్చి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

నేరాలు - ఘోరాలు

దొంగలు దొరికారు

ప్రజాశక్తి - ముదినేపల్లి

ఇటీవల కాలంలో ముదినేపల్లి పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో పలు గ్రామాల్లో జరిగిన చోరీ కేసుల్లో నిందితులను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి నాలుగు మోటార్‌ సైకిళ్లు, కొత్తపల్లిలో చోరీ గురైన డిస్కులతో ఉన్న ట్రాక్టర్‌ ఇంజన్‌కు ఉన్న రెండు వెనుక చక్రాలు స్వాధీనం చేసుకుని మొత్తం ఐదు కేసులను ముదినేపల్లి పోలీసులు చేదించారు. ఈ ఐదు కేసుల్లో నిందితులను సోమవారం అరెస్ట్‌ చేసినట్లు ఎస్‌ఐ డి.వెంకట్‌కుమార్‌ తెలిపారు. దొంగతనానికి పాల్పడిన కృష్ణాజిల్లా పెడన మండలం బ్రహ్మపురం గ్రామానికి చెందిన జల్లూరి మణికంఠ(26), పామర్రు గ్రామానికి చెందిన కొట్టె సాయిరామ్‌(29)లను అరెస్టు చేశామని తెలిపారు.

స్నానం చేస్తూ కాలువలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - భీమడోలు

భీమడోలు రైల్వే స్టేషన్‌ సమీపంలోని ఏలూరు కాలువ రేవు వద్ద స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు జారిపడి వ్యక్తి మృతి చెందారు. ఫైర్‌ ఆఫీసర్‌ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం... భీమడోలు గ్రామానికి చెందిన పిల్లి సుబ్రహ్మణ్యం(43) సోమవారం తెల్లవారుజామున ఏలూరు కాలువ రేవు వద్ద స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు కాలువలోకి జారిపోయారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకుని భీమడోలు ఫైర్‌ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. ఆ ప్రాంతానికి 50 మీటర్ల దూరంలో సుబ్రహ్మణ్యం మృతదేహం లభ్యమయ్యింది.

క్వారీ చెరువులో గుర్తుతెలీని వ్యక్తి మృతదేహం

ప్రజాశక్తి - ఉంగుటూరు

చేబ్రోలు శివారు ఓ క్వారీ చేపల చెరువులో బాగా కుళ్లిపోయి గుర్తుపట్టని లేని స్థితిలో ఉన్న పురుషుడి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. మృతునికి సుమారు 55 నుంచి 60 ఏళ్ల మధ్య వయసు ఉంటుందని ఎస్‌ఐ మణికుమార్‌ తెలిపారు. శవ పరీక్ష కోసం తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిడమర్రు సిఐ ఎవి.సుభాష్‌ ఘటన స్థలాన్ని పరిశీలించారు.

పేకాట స్థావరంపై దాడి

ప్రజాశక్తి - చాట్రాయి

మండలంలోని బూరుగుగూడెం గ్రామంలో పేకాట స్థావరంపై ఎస్‌ఐ కెసిహెచ్‌.స్వామి తమ సిబ్బందితో సోమవారం దాడి చేశారు. ఈ దాడిలో నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.73,900 నగదు, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకుని నలుగురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజా పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్‌ వివరాల కోసం
సెల్‌ : 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్‌ వివరాల కోసం
సెల్‌ : 83339 88814

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

పలుచోట్ల 'నషా ముక్త్‌ భారత్‌ అభియాన్‌'

భీమడోలు : మొక్కలు నాటుతున్న ప్రముఖులు

ప్రజాశక్తి - భీమడోలు

ఉత్తమ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని భీమడోలు సిఐ బి.బి.రవికుమార్‌, ఎక్సైజ్‌ శాఖ భీమడోలు సర్కిల్‌ ఇన్‌స్పెక్టర్‌ గిరిజాకుమారి కోరారు. మండలంలోని పలు విద్యాసంస్థల్లో సోమవారం నషా ముక్త్‌ భారత్‌ అభియాన్‌ కార్యక్రమాలను నిర్వహించారు. దీనిలో భాగంగా భీమడోలులోని మాంటిస్సోరి విద్యాసంస్థల్లో కార్యదర్శి, కరస్పాండెంట్‌ కె.ప్రేమకుమార్‌ ఆధ్వర్యంలో, గీతాంజలి విద్యాసంస్థల్లో కరస్పాండెంట్‌ ఎం.గౌతమ్‌కుమార్‌ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్‌ నిర్మూలనపై అవగాహన సదస్సులను నిర్వహించారు. కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా భీమడోలు సిఐ రవికుమార్‌, ఎక్సైజ్‌ సిఐ గిరిజాకుమారితో పాటు భీమడోలు ఎస్‌ఐ సుధాకర్‌, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. మాంటిస్సోరి విద్యాసంస్థల్లో నిర్వహించిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడారు. విద్యార్థులతో డ్రగ్స్‌ ఫ్రీ ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణ పరిరక్షణకు విద్యాసంస్థల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్‌ అశోక్‌, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్‌ బాలు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. గీతాంజలి విద్యాసంస్థల్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న వక్తులు మాట్లాడుతూ (డ్రగ్స్‌) వినియోగం-దుష్పరిణామాలు, ఆరోగ్యంపై, విద్యార్థుల భవిష్యత్తుపై వాటి ప్రభావం ఇతర అంశాల గురించి తెలిపారు. ఫ్లకార్డులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్‌ ఆర్‌.సత్యనారాయణ, వైస్‌ ప్రిన్సిపల్‌ ముళ్ళపు ఉదయకిరణ్‌, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గణపవరం : మండలంలోని గ్రామ సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచి షేక్‌ రహిమా బేగం హాసేనా పాల్గొని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

నూజివీడు టౌన్ :ఆర్‌జియుకెటి నూజివీడులో నషా ముక్త్‌ భారత్‌ అభియాన్‌ కార్యక్రమాన్నినిర్వహించారు. డైరెక్టర్‌, ప్రొఫెసర్‌ ఎం.చంద్రశేఖర్‌, అడ్మినిస్ట్రేటివ్‌ ఆఫీసర్‌ టి.చంద్రశేఖర్‌, డీన్‌ అకాడమిక్‌ రత్నాకర్‌ మాట్లాడారు. క్యాంపస్‌లో డ్రగ్స్‌పై సామూహిక ప్రతిజ్ఞ, ప్లాంటేషన్‌ డ్రైవ్‌, మారథాన్‌ నిర్వహించారు. నూజివీడు మడుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ మూర్తి హాజరై మాట్లాడారు.

చాట్రాయి : విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తుమ్మగూడెం ఎంపిపిఎస్‌ ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంపా వెంకట్రావు అన్నారు. తుమ్మగూడెం ఉర్దూ పాఠశాలలో నషా ముక్త్‌ భారత్‌ అభియాన్‌ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

కొయ్యలగూడెం : తహశీల్దార్‌ కార్యాలయంలో నషా ముక్త భారత అభియాన్‌ అమలు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. తహశీల్దార్‌ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు డ్రగ్‌ రహిత సమాజ స్థాపన కోసం కృత నిత్యంతో కొనసాగుదామని ప్రతిజ్ఞ చేశారు.

కామవరపుకోట : స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌ ఎం.మల్లేశ్వరరావు అధ్యక్షతన ఎన్‌ఎస్‌ఎస్‌ విభాగం ఆధ్వర్యంలో నిషా ముక్త్‌ భారత్‌ అభియాన్‌ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

సాగునీరివ్వాలని కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్‌

తాడిపూడి ఎత్తిపోతల పథకం కాల్వల పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని ఆంధ్రప్రదేశ్‌ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్‌ కోరారు. ఏలూరు కలెక్టరేట్‌లో మీకోసం కార్యక్రమంలో కలెక్టర్‌ కె.వెట్రిసెల్వికి ఆంధ్రప్రదేశ్‌ రైతు సంఘం జిల్లా నాయకులు, తాడిపూడి ఎత్తిపోతల పథకం ఆయకట్టు రైతులు సోమవారం వినతిపత్రం అందించారు. రైతుల ఇబ్బందులను వివరించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్‌ మాట్లాడుతూ తాడిపూడి ఎత్తిపోతల పథకం కాలువల పనులు పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని కోరారు. భూసేకరణ సందర్భంగా రైతులకు ఇవ్వాల్సిన పరిహారం సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు, ఈడే మురళీకృష్ణ, గోవాడ గోపాలం, వీరవల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల నియామకం

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలోని ఏడు గ్రామ పంచాయతీలకు కార్యదర్శులు నియమితులయ్యారు. ఈ మేరకు కలెక్టర్‌ వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని వడాలి గ్రామ కార్యదర్శిగా ఆగిరిపల్లి మండలం నరసింగపాలెం నుంచి కె.సంగమయ్య, శ్రీహరిపురం గ్రామ కార్యదర్శిగా కామవరపుకోట మండలం ఉప్పలపాడు నుంచి వై.వెంకటఅప్పారావు, వణుదుర్రు కార్యదర్శిగా దెందులూరు మండలం సోమవరప్పాడు నుంచి ఎం.శ్రీకాంత్‌, పెదగొన్నూరు కార్యదర్శిగా కొయ్యలగూడెం మండలం పరింపూడి నుంచి ఎం.రాధ, వాడవల్లి కార్యదర్శిగా కొయ్యలగూడెం మండలం కన్నాపురం నుంచి కోడే రుక్మిణి, చేవూరు కార్యదర్శిగా తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం రామవరం నుంచి టివి.కృష్ణారెడ్డి, కోడూరు కార్యదర్శిగా దెందులూరు పంచాయతీ నుంచి డి.మైనిజ నియమితులయ్యారు.

ద్వారకాతిరుమల ఎంఇఒ-1గా డి.సుబ్బారావు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

ద్వారకాతిరుమల ఎంఇఒ-1గా డి.సుబ్బారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన సుబ్బారావుకు ఎంఇఒ-2 పరసా వెంకట్రావు, యుటిఎఫ్‌ జిల్లా కార్యదర్శులు జి.దేవానంద్‌రావు, ఎన్‌.రాంబాబు, మండల శాఖ ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాసరావు, సహ అధ్యక్షుడు పి.రాంబాబు, ఉపాధ్యాయులు ప్రభాకర్‌, టి.రాంబాబు, రాజారావు, ఎంఆర్‌సి సిబ్బంది శేఖర్‌, శ్రీను, పద్మ శుభాకాంక్షలు తెలిపారు.

మేలుజాతి పశువుల పెంపకం మేలు

ప్రజాశక్తి - టి.నరసాపురం

మేలు జాతి పశువుల పెంపకం ద్వారా రైతులకు మేలు చేకూరుతుందని పోషణలో ఆర్థికంగా మెరుగుపడతారని విజయవాడ హెరిటేజ్‌ డెయిరీ ప్రాంతీయ అధికారి పి.నాగఅప్పారావు అన్నారు. మండలంలోని బొర్రంపాలెంలో టి.నరసాపురం హెరిటేజ్‌ ఫుడ్స్‌ లిమిటెడ్‌ వారి ఆధ్వర్యంలో సోమవారం పాడి రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన పి.నాగఅప్పారావు మాట్లాడుతూ హెరిటేజ్‌ ద్వారా పాడి రైతులకు రూ.రెండు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని సంస్థ అందిస్తుందని చెప్పారు.

బాల్య వివాహాలు నేరం

ప్రజాశక్తి - మండవల్లి

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, అవగాహన పెంచుకొని నిర్మూలనకు కృషి చేయాలని ఐసిడిఎస్‌ సూపర్‌వైజర్‌ నాగలక్ష్మి చెప్పారు. మండలంలోని కానుకొల్లు జిల్లా పరిషత్‌ పాఠశాలలో మిషన్‌ శక్తి కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు సోమవారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పలు అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, మహిళా పోలీస్‌ పి.విజయ, ఎంఎల్‌హెచ్‌పి సుజాత, ఎఎన్‌ఎం శైలజ పాల్గొన్నారు.

దోమల నివారణ మందు పిచికారీ

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

స్టాప్‌ డయేరియా క్యాంపెయిన్‌ కార్యక్రమంలో భాగంగా సీజనల్‌ వ్యాధులు రాకుండా మలేరియా విభాగం వారు దోమల నివారణ చర్యలు తీసుకున్నారు. ఒకటో డివిజన్‌లోని కోమడవోలు, కోడేలు మెయిన్‌రోడ్డు, హమాలీకాలనీ, తదితర ప్రాంతాల్లో దోమల లార్వా నిర్మూలనకు పిచికారీ, మురుగు కాలువ కల్వర్టు కింద ఫాగింగ్‌, ఖాళీ స్థలాల్లో ఉన్న నిల్వ నీటిలో ఆయిల్‌ బాల్స్‌ వేశారని మున్సిపల్‌ హెల్త్‌ ఆఫీసర్‌ డాక్టర్‌ మాలతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గరికపూడి చంటిబాబు, మూరాల దుర్గారావు, మేతర అశోక్‌, మలేరియా ఇన్‌స్పెక్టర్‌ దత్తి వేణుగోపాల్‌స్వామి, మలేరియా మేస్త్రి డి.దుర్గారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ బౌన్‌ రాజు, ఆరోగ్య కార్యదర్శి, ఆశా కార్యకర్తలు, డివిజన్‌ ప్రజలు పాల్గొన్నారు.

కొండ చిలువ హతం

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండలంలోని రమనక్కపేట సమీపంలో పంట పొలాల గట్టు మీద భారీ కొండ చిలువను గ్రామస్తులు హతమార్చారు. గ్రామ సమీపంలోని పొలాల్లో పనులు చేస్తుండగా కొండ చిలువ తారస పడటంతో గ్రామస్తులు భయ భ్రాంతులకు గురయ్యారు. పక్కనే ఉన్న గొర్రెల కాపరులకు విషయం తెలపడంతో వారి సహాయంతో కొండచిలువను హతమార్చారు.

రాష్ట్రస్థాయిలో నూజివీడు విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడులోని డాక్టర్‌ బిఆర్‌ అంబేద్కర్‌ గురుకుల విద్యార్థినులు ఈ నెల పదో తేదీన కర్నూలులో జరిగిన ఏడో ఆంధ్రప్రదేశ్‌ అంతర్‌ జిల్లా రోప్‌ స్కిప్పింగ్‌, ఛాంపియన్‌షిప్‌ పోటీల్లో పాల్గొని అండర్‌ 14 స్పీడ్‌ స్ప్రింగ్‌ విభాగంలో ఎనిమిదో తరగతి విద్యార్థినులు డి.జెస్సికా సిల్వర్‌ మెడల్‌ను, జి.భవ్య బ్రౌంజ్‌ మెడల్‌ను సాధించారు. స్పీడ్‌ హెూప్‌ విభాగంలో జి.షైనీ గోల్డ్‌ మెడల్‌ను, ఎమ్‌డ్యూరెన్స్‌ విభాగంలో జి.అలేఖ్య సిల్వర్‌ మెడల్‌ను సాధించారు. జూనియర్‌ వైసిపి విద్యార్థినులు అండర్‌ 17 స్పీడ్‌ హెూప్‌ విభాగంలో జి.భవ్యశ్రీ సిల్వర్‌, ఫ్రీ స్టయిల్‌ విభాగంలో జి.శాంతి గోల్డ్‌ మెడల్స్‌ను సాధించారని ప్రిన్సిపల్‌ శ్రీలక్ష్మి తెలిపారు.

మా భూముల్లో సాగు చేసుకోనివ్వండి

గాజులగొంది, కొరుటూరు నిర్వాసితులు

జీలుగుమిల్లి :పోలవరం ముంపులో భాగంగా మండలంలోని పి.నారాయణపురం రెవెన్యూ పరిధిలో నిర్వాసితుల కోసం కేటాయించిన 193 ఎకరాల భూముల్లో సాగుకు ఎటువంటి అడ్డంకులు లేకుండా మా భూములు మాకు ఇప్పించాలని గాజులగొంది, కొరుటూరు గ్రామాల నిర్వాసితులు కోరారు. ఈ మేరకు వారు సోమవారం తహశీల్దార్‌ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌ సందీప్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడేళ్ల క్రితం నిర్వాసిత గ్రామాలకు వచ్చామని, అప్పట్లో తమకు భూమికి భూమి కింద 193 ఎకరాల భూమిని కేటాయించారన్నారు. అయితే ప్రతి ఏటా ఆ భూముల్లో వ్యవసాయం చేయడానికి స్థానిక గిరిజనులతో వివాదం జరుగుతుందని వాపోయారు. దీంతో వ్యవసాయం చేసుకోవడం ఇబ్బందిగా ఉంటుందని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది అయినా మా భూములను సర్వే చేసి మాకు అప్పగించాలని కోరారు.

విధుల్లోకి తీసుకోవాలని అవుట్‌సోర్సింగ్‌ ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్‌

అకారణంగా తొలగించిన డిసిసిబి అవుట్‌సోర్సింగ్‌ ఉద్యోగులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్‌ ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. తొలగించిన అవుట్‌సోర్సింగ్‌ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ స్థానిక జిల్లా కేంద్ర సహకార బ్యాంక్‌ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డేగా ప్రభాకర్‌ మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 34 శాఖల్లోని 55 మంది అవుట్‌సోర్సింగ్‌ అటెండర్లను ఎటువంటి సమాచారం ఇవ్వకుండా సరైన కారణాలను చూపకుండా అకారణంగా విధుల నుంచి తొలగించడం దారుణమని విమర్శించారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదని, ఉద్యోగులకు న్యాయం జరిగేందుకు పోరుబాట పట్టాలని పిలుపునిచ్చారు. ధర్నాకు ఎఐటియుసి ఏలూరు అధ్యక్షులు కొంపల్లి కృష్ణమాచార్యులు సంఘీభావం తెలిపారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి

ప్రజాశక్తి - వేలేరుపాడు రూరల్‌

అనేక ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వివిధ స్కీమ్‌ వర్కర్లకు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఎఐటియుసి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్‌ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎఐటియుసి మండల కార్యదర్శి కారం దారయ్య మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్‌, ఆయాలు, మిడ్‌ డే మీల్స్‌, ఆశా వర్కర్లకు వెంటనే వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వసతులు ఏర్పాటు చేయాలని కోరారు.

దర్భగూడెంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండలంలోని దర్భగూడెం గ్రామ పంచాయతీలో సోమవారం టిడిపి కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఏలూరు ఆశ్రం వైద్యులతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు గ్రామ కమిటీ అధ్యక్షులు తమ్మన సాంబ తెలిపారు. ఈ వైద్య శిబిరానికి పరిసర ప్రాంత గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున వచ్చినట్లు తెలిపారు. గుండె, బిపి, షుగర్‌, జ్వరాలకు సంబంధించి ఉచితంగా పరీక్షలు చేసి మందులు ఇచ్చారు.

ఆక్రమణలోని భూమిని రజకులకు ఇవ్వాలి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్‌

మండలంలోని దిగవల్లి గ్రామంలో దోబీ ఘాట్‌, శ్మశానవాటిక ఆక్రమణలో ఉన్నాయని, వాటిని తక్షణమే అధికారులు రజక కుటుంబాలకు అందించాలని జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ డిమాండ్‌ చేశారు. ఈ మేరకు నూజివీడు పట్టణంలోని సబ్‌ కలెక్టర్‌ కార్యాలయ సమావేశ మందిరంలో మీకోసం కార్యక్రమంలో సోమవారం అర్జీ అందించారు. సకాలంలో స్పందించి రజక కుటుంబాలకు భూమిని అందించి న్యాయం చేస్తామని ఆర్‌డిఒ హామీ ఇచ్చారు.

తహశీల్దార్‌ ప్రశాంతికి సత్కారం

ప్రజాశక్తి - చాట్రాయి

చాట్రాయి తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన డి.ప్రశాంతిని కృష్ణారావుపాలెం ఎంపిటిసి సభ్యులు, బిసి సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షుడు చింత గుంట్ల వెంకటేశ్వరరావు గౌడ్‌ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తహశీల్దార్‌ను శాలువాతో సన్మానించారు.

సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ

ప్రజాశక్తి - ఉంగుటూరు

మండలంలోని ప్రజా పరిషత్‌ కార్యాలయంలో సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు రిఫ్రెషర్‌ ట్రైనింగ్‌ ఎంపిడిఒ శర్మ ఆధ్వర్యంలో మూడురోజుల పాటు నిర్వహించనున్నారు. సోమవారం జరిగిని తరగతులకు ఎంపిపి గంటా శ్రీలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి జివి.గిరిధర్‌, డిపిఆర్‌సి భూషణం, వెంకట్రావు, ముత్తయ్య, సోమరాజు, విజయకుమార్‌, వివిధ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పోలవరం :మండలంలోని గ్రామ పంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులకు ఎంపిడిఒ జి.శ్రీను అధ్యక్షతన పంచాయతీ కార్యకలాపాలపై మూడురోజుల పాటు జరిగే రిఫ్రెషర్‌ శిక్షణలో భాగంగా సోమవారం స్థానిక మండల పరిషత్‌ కార్యాలయంలో మొదటిరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ఎంపిపి సుంకర వెంకట రెడ్డి హాజరయ్యారు. తొలుత మహాత్మ గాంధీ, బిఆర్‌.అంబేద్కర్‌ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్‌ సివిల్‌ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S.No.485/2020
బిట్వీన్‌:
బ్యాంక్‌ ఆఫ్‌, బరోడా, ఆలమూరు బ్రాంచి ...వాది
మరియు
కొండేటి వాణి మరియొకరు ...ప్రతివాదులు
To.
Defendant No.1 : Kondeti Vani, W/o.Sinivasa Rao, H/FM, A.a.48 Yrs, Agriculture, Gaggiparru, Elamanchili Mandal, W.G., A.P.
Defendant No.2 : Vemula Srinivas, S/o.Bhaskara Rao, A.a.50 Yrs, H/M, Agriculture, D.No.22-5-8, Bangaruvari Cheruvu Gattu, Sri Nagar, 14 Ward, Palakollu, Palakollu (M), W.G., A.P.
పై నంబరు దావాలో ప్రతివాదు లయిన మీరు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.21.08.2024వ తేదీకి వాయిదా వేసినారు. కావునా ఆరోజు ఉదయం 10.30 నిIIలకు మీరు శ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
CH.Durga Poornima
Advocate, Eluru.
Cell: 7386441140

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం IInd అడిషనల్‌ జూనియర్‌ సివిల్‌ జడ్జి వారి కోర్టులో
E.P.47/2023 in O.S.81/2022
Between:
వానపల్లి రమేష్‌, S/o.అప్పారావు, బొమ్మిడి (V) ఉంగుటూరు (M) ..DHR
And
అడపా ఆంబోలమ్మ W/o.ప్రసాద్‌, ఉంగుటూరు (V/R) M. ...JDR
యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని DHR కు రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం పైకోర్టు నందు ది.5-9-2024 సంIIరం తేదీ ఉదయం 10.30 నిIIల లగాయితూ బహిరంగ వేలం వేయుదురు. కాబట్టి ఆసక్తి గల వారు కోర్టు వేళలలో కోర్టుకు వచ్చి పాట షరతులు తెలుసుకొని పాడుకొనవచ్చును.
షెడ్యూలు :
ప్రస్తుతం ఏలూరు జిల్లా, లోగడ పశ్చిమ గోదావరి జిల్లా, ఉంగుటూరు మండలం, ఉంగుటూరు గ్రామం, తాడేపల్లిగూడెం SRO లో చేరిన ఉంగుటూరు పంచాయతీ R.S.No.1153/3 నందలి 168 చIIగIIస్థలం మరియు RCC బిల్డింగుకు డోరునెం.10-70 కి హద్దులు.
తూర్పు: రోడ్డు, దక్షిణం:తీడ రాంబాబు గారి స్థలం మరయు యిల్లు (లోగడ కవల పెద్దింట్లు) పడమర: కె.విష్ణువర్దన్‌ గారి స్థలం (లోగడ మానేపల్లి వారు) ఉత్తరం: రోడ్డు. యీ హద్దుల మధ్య 168 చIIగIIస్థలం మరియు RCC బిల్డింగు అందలి ఫిట్టింగ్‌లు తలుపులు, ద్వారబంధములు యావత్తు యాజమెంటు హక్కులతో సహా.. ఫ్రీ ఆఫ్‌ ఎన్‌కాంబరెన్స్‌ వేలం కాబడును.
DHR విలువ రూ.9,00,000/-లు
అమీనా విలువ రూ.25,00,000/-లు
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వేలం తేదీ: 05-09-2024
పి.వి.వి.సత్యనారాయణ
తాడేపల్లిగూడెం అడ్వకేటు,తాడేపల్లిగూడెం.
తేది.11-8-2024 సెల్‌:9346913014

ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం Principal Civil Judge (Junior Division) వారి కోర్టులో, తాడేపల్లిగూడెం
O.S.No.498/2023
Between:
Sri Yelamarthi Prakasam ...వాది
And
Sri Tumpati Adhikari
S/o.Thathayya, 5th No. Road, Santhi Nagar, Eluru, Eluru Dist. ...ప్రతివాది
పై నెంబర్‌ దావా గ్రంథంలో శ్రీకోర్టు వారు ప్రతివాదికి కోర్టు ద్వారాను మరియు పోస్టు ద్వారాను సమన్లు పంపినప్పటికినీ తీసుకోకుండా కాలయాపన చేస్తున్నందున Order 5 Rule 20 CPC ప్రకారం ప్రతివాదికి నోటీసు అమలు నిమిత్తం ఈ పేపరు పబ్లికేషన్‌ ద్వారా అమలు చేయమని ఆర్డర్‌ చేసినందున పై కోర్టు వారి ఎదుట ది.30-8-2024 సంవత్సరం తేదీన ఉదయం 10.30 నిIIలకు పైకోర్టులో హాజరు అయ్యి ఆక్షేపణలు ఉన్నయడల తెలియ పరచవలెను. లేనిచో పరోక్షముగా తీర్మా నించబడునని ఇందుమూలముగా తెలియ జేయటం అయినది.
Tadepalligudem Thota Rambabu
Dt.09-08-2024 Advocate,
Tadepalligudem
Cell: 9848377437

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్‌ సివిల్‌ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S.No.473/2020
బిట్వీన్‌:
బ్యాంక్‌ ఆఫ్‌, బరోడా, ఆలమూరు బ్రాంచి ...వాది
మరియు
కట్టా నాగరత్నం మరియొకరు ...ప్రతివాదులు
To.
Defendant No.1 : Katta Naga Ratnam, W/o.Surya Prakash, H/M, A.a.64 Yrs, Agriculture, Gaggiparru, Elamanchili Mandal, W.G., A.P.
Defendant No.2 : Vemula Rajeswara Rao, S/o.Venkataratnam, H/M, A.a.54 Yrs, Agriculture, Gaggiparru, Elamanchili Mandal, W.G., A.P.
పై నంబరు దావాలో ప్రతివాదు లయిన మీరు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.21.08.2024వ తేదీకి వాయిదా వేసినారు. కావునా ఆరోజు ఉదయం 10.30 నిIIలకు మీరు శ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
CH.Durga Poornima
Advocate, Eluru.
Cell: 7386441140

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్‌ సివిల్‌ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S.No.488/2020
బిట్వీన్‌:
బ్యాంక్‌ ఆఫ్‌, బరోడా, ఆలమూరు బ్రాంచి ...వాది
మరియు
కొండేటి ఉదయ్‌కుమార్‌ మరియొకరు ...ప్రతివాదులు
To.
Defendant No.1 : Kondeti Uday Kumar, S/o.Rama Rao, H/M, A.a.40 Yrs, Agriculture, Gaggiparru, Elamanchili Mandal, W.G., A.P.
Defendant No.2 : Vemula Surya Vamsidhar, S/o.Chandrasekhar, H/M, A.a.41 Yrs, Agriculture, Gaggiparru, Elamanchili Mandal, W.G., A.P.
పై నంబరు దావాలో ప్రతివాదు లయిన మీరు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.21.08.2024వ తేదీకి వాయిదా వేసినారు. కావునా ఆరోజు ఉదయం 10.30 నిIIలకు మీరు శ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
CH.Durga Poornima
Advocate, Eluru.
Cell: 7386441140

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్‌ సివిల్‌ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S.No.467/2020
బిట్వీన్‌:
బ్యాంక్‌ ఆఫ్‌, బరోడా, ఆలమూరు బ్రాంచి ...వాది
మరియు
ఆరేపల్లి నాగరత్నం మరియొకరు ...ప్రతివాదులు
To.
Defendant No.1 : Arepalli Nagaratnam, W/o.Ranga nadham, H/FM, A.a.56 Yrs, Agriculture, Gaggiparru, Elamanchili Mandal, W.G., A.P.
Defendant No.2 : Pajjuri Ramesh, S/o. Malleswara Rao, A.a.41 Yrs, H/M, Agriculture, Bangaruvari Cheruvu Gattu, Palakollu, Palakollu (M), W.G., A.P.
పై నంబరు దావాలో ప్రతివాదు లయిన మీరు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.21.08.2024వ తేదీకి వాయిదా వేసినారు. కావునా ఆరోజు ఉదయం 10.30 నిIIలకు మీరు శ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
CH.Durga Poornima
Advocate, Eluru.
Cell: 7386441140

ప్రకటన
నా క్లయింటు లేటు పదిలం అప్పారావు గారి భార్య సత్యవతి గారి యొక్క దత్తత కుమారుడు అయిన శివ రంజిత్‌ కుమార్‌ గారి సంజాయిషి పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా...
ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని నా క్లయింటు యొక్క దత్తత తల్లి గారైన పదిలం సత్యవతి గారు నా క్లయింటుకు దఖలు పరచి అందుకు నిదర్శనంగా నా క్లయింటు పేరుతో ఒక దఖలు దస్తావేజు వ్రాసి దానిని శ్రీ ఏలూరు జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం. 2372/2010రుగా ది. 27-03-2010న రిజిస్ట్రీ చేసియున్నారు. ఆ లగాయితు నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని స్వాధీన పరచుకొని, తన సర్వ, సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు. సదరు పైన తెలిపిన దస్తావేజుకు సంబంధించి రెండు ఒరిజినల్‌ లింకు దపావేజులు అనగా దస్తావేజు నెం. 660/1966రు, ది.14-02-1966 మరియు దస్తావేజునెం. 2944/1965 ది.02-07-1965 (రెండు దస్తావేజులు ఏలూరు రిజిస్ట్రార్‌ వారి ఆఫీసులో రిజిస్ట్రీ కాబడినవి) గతంలో నా క్లయింటు వద్ద గైరవీలు కాబడినవి. సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈ దిగువ తెలిపిన చిరునామాకు అందచేయగలరు. అలా కాకుండా సదరు దస్తావేజుల పై ఎవరైన ఎటువంటి లావాదేవీలు జరిపిన యెడల అవి చెల్లనేరవు. అట్టి వారి పై నా క్లయింటు చట్ట పరమైన చర్యలు తీసుకొనెదరు. సదరు దస్తావేజులను నా క్లయింటు ఎటువంటి అన్యక్రాంతం చేసి యుండలేదు. సదరు ఆస్తి పై నా క్లయింటుకు మాత్రమే సర్వ సంపూర్ణ హక్కులు కలవు.
షెడ్యూలు ఆస్తి
ఏలూరు జిల్లా, ఏలూరు సబ్‌ రిజిస్ట్రారు వారి యిలాకా, ఏలూరు మండలం, గూడ్సు షెడ్డు రోడ్డు, పాండురంగాపురం, మున్సిపల్‌ 'డి' వార్డు, సర్వే నెం. 61/14, 61/15, 64/9రు దాఖలా చ.గ. 202లు, అందు డోరునెం.21-3-80కు గల గ్రౌండు. ఫస్టు ఫ్లోర్‌ ఆర్‌.సి.సి. డాబా ఇంటికి హద్దులు:
1వ ప్రతి : తూర్పు: దిగువ 2వ ప్రతి, దక్షిణం: గూడ్స్‌ షెడ్డు మెయిన్‌రోడ్డు, పడమర: హాజీజ్‌ గారి వారసుల ఇల్లు, ఉత్తరం: శివరంజిత్‌ కుమార్‌ ఆస్తి
పై హద్దుల మధ్య గల చ.గ. 202లు స్థిరాస్తి నివేశన స్థలమున్నూ, మరియు అందలి ఆర్‌.సి.సి. డాబా ఇల్లు.
2వ ప్రతి: సర్వే నెం. 64/PT. దాఖలా చ.గ. 70లు స్థలంలో గల డాబా ఇంటికి హద్దులు: తూర్పు : మనుబోలు వెంకన్న గారి వారసుల ఆస్తి, దక్షిణం : గూడ్స్‌ షెడ్డు మెయిన్‌ రోడ్డు, పడమర: పై 1వ ప్రతి బిల్డింగ్‌, ఉత్తరం : మహ్మద్‌ గాలిబ్‌ బిల్డింగ్‌
పై హద్దుల మధ్య చ.గ. 70లు స్థలం అందులో గల డాబా ఇల్లు వెరశి 1,2 ప్రతుల మొత్తం చ.గ. 272 లు స్థిరాస్తి నివేశన స్థలమున్నూ, మరియు అందలి ఆర్‌.సి.సి.డాబా ఇల్లు.
ఎన్‌.శ్రీనివాసు, అడ్వకేట్‌,
డోరునెం.41-3-41/1, రైస్‌ షాప్స్‌ వీధి,
కృష్ణలంక, విజయవాడ- 520013.
సెల్‌ : 94406 30396